సుబ్రావ్‌కి కోపం వచ్చింది

ముమ్మిడి శ్యామలారాణి

సుబ్రావ్ కలలో, ఈలలో అనుకోలేదు అతనిని ఇంత అదృష్టం వరిస్తుంది అని.

అవును మరి మాటలా? చిన్నప్పుడే తల్లి దండ్రులను పోగొట్టుకున్న సుబ్రావ్‌ని బామ్మ వాళ్ళింటిలో వీళ్ళ ఇంటిలో కొంచెం పనులు చేసినట్లు, వడియాలు, అప్పడాలు చేసి, ఉన్న ఎకరం పొలం అమ్మి... మొత్తంమీద ఎమ్. కామ్. వరకు పెట్టుబడిపెట్టి సుబ్రావ్‌ని చదివించింది.

బామ్మ పెట్టుబడి వృధా చేయకుండా ఎమ్. కామ్. వరకు గోల్డ్‌మెడల్ తెచ్చుకొని మరీ ప్యాసయ్యాడు సుబ్రావ్.

సుబ్రావ్‌కి ప్రతీ పైసా విలువ ఎంతో తెలుసు. టెన్త్ క్లాసు ఫస్టులో ప్యాసయినప్పుడు స్నేహితులు బీరు సీసాలు తెచ్చి మాకు పార్టీ ఇవ్వరా అన్నప్పుడు ముక్కుమీద వేలేసుకున్నాడు.

డిగ్రీ పూర్తిచేసి గోల్డ్‌మెడల్ వచ్చినప్పుడు బార్‌కి తీసుకువెళ్ళి రమ్ జిన్‌తో పార్టీ ఇవ్వరా అన్నప్పుడు గుండెలు బాదుకున్నాడు.

వీడు వట్టి పిసినారి... వీడిని అంతంత పెద్ద పెద్ద కోరికలు కోరడం ఎందుకుగానీ... సినిమాకి తీసుకువెళ్ళి ఒక పెద్ద హోటల్‌లో టీపార్టీ ఇవ్వరా అన్నప్పుడు ఇప్పుడే వస్తానుండండి అని డొక్కు సైకిలు కిర్రుకిర్రు అంటుంటే స్పీడుగా ఇంటికి వెళుతున్న సుబ్రావ్‌ని చూసి 'మనవాడు మారడోచ్' అని, ''ఇంటికి వెళ్ళి వాళ్ళ బామ్మను డబ్బులు అడిగి తెస్తాడు, ఈలోగా మనం ఏ సినిమాకి వెళదామో ఆలోచించుకుందాం' అని స్నేహితులు తెగ సంతోషపడి ఆలోచించసాగారు.

ఒరేయ్ ''పట్నంలో పడుచుపిల్ల''కి వెళదాం అని స్నేహితులు అనుకుంటుండగానే...

''చేతులు పట్టండిరా'' అన్నాడు సుబ్రావ్!

ఏంటో మనవాడికి హుషారొచ్చింది అనుకొని అందరు చేతులు చాచేటప్పటికి అందరి చేతుల్లో తలోక నిమ్మతొనబిళ్ల పెట్టి ఇంటికి పరుగుపెట్టాడు సుబ్రావ్!

''వీడి పిసనారితనం మండిపోను'' అని స్నేహితులు తెగ తిట్టుకున్నారు.

స్నేహితులు చుట్టుప్రక్కలవాళ్ళు సుబ్రావ్‌ని పిసినారి అనుకొన్నా బామ్మ మాత్రం సుబ్రావ్‌ని చూసి తెగ పొంగిపోయేది.

కారణం!

బామ్మ గీసిన గీటు దాటక పోవడమే కాకుండా, గడ్డాలు, మీసాలు వచ్చినా గట్టిగా పదిపైసలయిన దుబరా ఖర్చు చేయడని.

అన్నింటిలో గోల్డ్ మెడల్ రావడంతో వెళ్ళిన మొదటి ఉద్యోగానికే ధన్‌మని ఆఫీసరయ్యి కూర్చున్నాడు సుబ్రావ్.

''మా నాయనే! మా తండ్రే, అన్నీ చూసానురా బాబు నా కళ్ళతో, ఇక నీ పెళ్ళి తప్పించి. అది కూడ నా కళ్ళతో చూస్తే ఇక నేను వైకుంఠానికి వెళ్ళిపోతానురా'' అంది.

చిన్నప్పటినుంచి తన దగ్గరే ఉన్న బామ్మ ఒక్కసారి పెళ్ళిచేసి వైకుంటానికి వెళ్ళిపోతానురా అనేటప్పటికి సుబ్రావ్‌కి దుఃఖం ఆగింది కాదు.

''అదేంటే బామ్మ ... నన్ను విడిచి వెళ్ళిపోతావా? నువ్వొక్క దానివి అక్కడ ఎలాగుంటావే, నేను వస్తానే'' అన్నాడు కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ.

''నోరు ముయ్యరా! పిచ్చిసన్నాసి ... తెలివి తెల్లారినట్టే ఉంది...నీకింకా బోలేడు కాలం ఉంది... నిండా నూరేళ్ళు బతకాలి. నేనంటవా కాటికి కాళ్ళు జాపుకున్నదానిని ఎలాగు చచ్చేదానిని అని...... అలా అన్నాను. అది సరేగాని... గరకపాలెం... గురున్నాధం పంతులుగారి గాయిత్రిని చేసుకుంటావా నాయనా... ఎంచక్కా మంచం, కంచం, ఫ్యాను అన్నీ ఇచ్చి పదిహేనువేలు ఇస్తామని కబురు పంపారు... ఏమంటావు నాయనా'' అంది బామ్మ.

''అమ్మో! పదిహేనువేలే! అయితే చేసుకుంటానే బామ్మ... మరి ఆ గాయిత్రికి భోజనం... సినిమాలు అన్నీ చూపెట్టాలంటే తక్కువ ఖర్చు అవుతుందేమిటి? మరో పదిహేనువేలు అడగవే బామ్మ'' అన్నాడు సుబ్రావ్.

''నోరుముయ్యరా పిచ్చిసన్నాసి! వెధవ మాటలు నువ్వును. ఇచ్చింది సంతోషంగా తీసుకోవాలి,అంతేకాని బేరాలాడకూడదు, అది సరేగాని కట్టుకున్న పెళ్ళానికి భోజనంకి సినిమాలకి ఖర్చు చేయకపోతే పరాయి వాళ్ళకి ఖర్చు చేస్తావేమిటిరా సన్నాసి'' అని మందలించింది బామ్మ.

''నీకేం! నువ్వెన్ని అయిన చెబుతావ్ కబుర్లు, కష్టపడి సంపాదించేవాడిని నాకు బాధగాని'' అన్నాడు.

ఎలాగైతేనేం సుబ్రావ్‌కి గాయిత్రితో వివాహం జరిగి, ఉన్న ఊరు నుండి విజయవాడకు ఉద్యోగంలో జాయిన్ కావడానికి గాయిత్రితో వచ్చి చిన్న ఇల్లు అద్దెకు తీసుకొని కాపురం పెట్టాడు.

* * *

సుబ్రావ్, గాయిత్రి సినిమాకి బయలుదేరారు. రిక్షావాళ్ళతో దారిపొడుగున బేరాలాడుతూ నడుస్తున్న భర్తను చూస్తుంటే చిరాకనిపించింది గాయిత్రికి. అయినా ఏమనలేక, ఎవరైన తమని చూస్తున్నారు ఏమో అని చుట్టూ చూసింది. ఎవరు గమనించకపోవడం చూసి హమ్మయ్య అనుకొంది.

''ఏయ్! రిక్షా శైలజ హాలుకి వస్తావా?'' అన్నాడు.

''రూపాయిన్నర ఇప్పించండయ్య'' అన్నాడు రిక్షావాడు.

గాయిత్రి గతుక్కుమంది.

'స్టేషను దగ్గర అడిగితే రూపాయిపావలా అన్నాడు ముందు రిక్షావాడు... ఇంత దూరం నడిచి లాకుల దగ్గర అడిగితే రూపాయిన్నర అంటున్నాడు వెధవ' అని మనసులో సుబ్రావ్ అనుకొని,

''మతేమయిన పోతుందేమిటయ్యా, ఎంత దూరం ఉందని ఇక్కడనుంచి ఇక్కడకు'' అన్నాడు.

''ఎందుకయ్యా అలా గసురుకుంటారు, మనుషులను ఎక్కించుకొని లాగద్దూ, రూపాయిపావలా ఇప్పించండి'' అన్నాడు.

''చాల్లే! కబుర్లుకేంకాని అరవై పైసలు ఇస్తాను వస్తావా'' అన్నాడు.

''సెమించండయ్యా! పొరపాటున ఎక్కువ అడిగేసాను, ఇరవై పైసాలు ఇప్పించండి'' అని వేళాకోళంగా నవ్వసాగాడు.

సుబ్రావ్‌కి ఎక్కడలేని కోపం వచ్చింది. ''వెధవ ఎంత పొగరు'' అనుకొని ''రా గాయిత్రి సరదగా షికారులా నడిచి వెళదాం'' అన్నాడు.

గాయిత్రికి వళ్ళు మండిపోయింది సుబ్రావ్ పిసనారితనంకి. అయినా క్రొత్తవలన ఏమీ అనలేక నోరు మూసుకుంది.

సినీమాహాలు దగ్గర సన్నజాజిపూలు చూసేటప్పటికి ఎక్కలేని కోరిక కలిగింది. సన్నజాజులంటే చాలా ఇష్టం గాయిత్రికి.

''ఏమండీ! సన్నజాజులు నాలుగు మూరలు కొని తీసుకురారు'' అంది.

''పువ్వులా! ఇప్పుడెందుకు'' అన్నాడు పూలకి డబ్బు ఖర్చుచేయడం ఇష్టంలేక.

''ఎందుకేమిటండి? నాకెంత ఇష్టం అనుకున్నారు. మా నాన్నగారు పది మూరలు కొని ఇచ్చేవారు. విందుగా పెట్టుకునే దానిని...'' అంది.

''మీ నాన్న కెంతే? పొలం పుట్రా ఉంది. మనలాగ రెక్కాడితేగాని డొక్క ఆడని వాడు కాడు'' అని క్రొత్తగా పెళ్ళి అయిన భార్యని బాధపెట్టడం ఇష్టంలేక పూలదగ్గరకు వెళ్ళాడు...

మూర 40 పైసలు అని అక్కడొక్కపువ్వు అక్కడొకపువ్వు ఉన్న మాల చూపెట్టేటప్పటికి సుబ్రావ్ ప్రాణం చివుక్కుమంది. నాలుగు మూరలంటే రూపాయి అరవైపైసలు. అమ్మో ఆంత ఖరీదే! అని ఆలోచనలో ఉండగానే, ''చామంతులు తీసుకోండయ్యా మూర ఇరవైపైసలు'' అన్నాడు ప్రక్క పూలవాడు.

''ఒక్క మూర కొన్నా తలనిండా ఉంటాయి. అవీగాక రేపు కూడా పెట్టుకోవచ్చు'' అనుకొని ఒక మూర చామంతులు కొని గాయిత్రి దగ్గరకు వచ్చి ఇచ్చాడు.

భర్త పిసనారితనం చూసి నోటమాట రాలేదు గాయిత్రికి.

స్టయిల్‌గా బాల్కనీ వైపు అడుగులు వేస్తున్న గాయిత్రి చేయి పట్టుకున్నాడు సుబ్రావ్.

ఎక్కడలేని సిగ్గుతో తలఎత్తి సుబ్రావ్ వైపు చూడలేక పోయింది. ఎంత కొత్తగా పెళ్ళయితే మాత్రం అందరిలో చేయి పట్టుకుంటారు ఎమిటి? ముసిముసిగా నవ్వుకుంది.

''అటుకాదు ఇటు'' అని కుర్చీ టిక్కట్టు రెండున్నర వైపు నడుస్తుంటే ఒక్క నిముషం కొయ్యబారి పోయింది గాయిత్రి.

తన భర్త గోల్డ్ మెడలిస్టు...పెద్ద ఆఫీసరు... చీకుచింతాలేని కాపురం అని వేలకువేలు కుమ్మరించి సారి చీరతో ఘనంగా పెళ్ళి జరిపించారు తనవాళ్ళు.

కాని తన భర్త పిసనారితనం తెలిస్తే వాళ్ళు ఎంత బాధపడతారో!

అందరిలో ఘర్షణ పడడం ఎందుకని సిగ్గుతో వళ్ళు చచ్చిపోతుంటే తలదించుకొని హాల్లోకి నడిచింది గాయిత్రి.

''ఏమండీ! మీకసలు బుద్ధి ఉందా? మీ ఉద్యోగం మరచిపోయారా, మనలాంటివాళ్ళు అసలు ఈ టిక్కట్టుకి వస్తారా? మీకు లేకపోతే పోయింది సిగ్గు, నాకు వళ్ళు చచ్చిపోతోంది. పిసనారితనం ఉంటే ఉండచ్చు, మరీ ఇంత పనికి రాదండీ'' అంది.

''ఆ... ఇంకా ఉందా ఉపన్యాసం... ఇందులో సిగ్గుతో బాధపడిపోవలసినంత ఏం ఉంది? అందరు చూసేది సినీమాయే!'' అన్నాడు.

''అయితే నేల టిక్కట్టు తీయలేకపోయారా? మళ్ళా రూపాయి దండగ చేసారు'' అంది ఉక్రోషంగా!

పాదరక్షల వ్యతిరేకోద్యమం!

జపానులో పాదరక్షల వ్యతిరేకోద్యమం ప్రారంభమైంది. ఇది కిండర్ గార్డెన్ స్కూళ్ళనుండి క్రమేణా అన్ని రంగాలకు పాకుతున్నది. చెప్పులు లేకుండా నడవటమే ఆరోగ్యకరం అని కొంతమంది భావించటం మొదలుపెట్టారు. అయితే దీనికి తగిన నిరూపణ లభించలేదు. జపాను ఆరోగ్య సంక్షేమ శాఖవారు దీనిని పరిశీలించటానికి ఒక సంఘాన్ని నియమించారు. ఏది ఏమైనా, బూట్లు లేకుండా స్కూళ్ళకువెళ్ళటం చిన్న పిల్లలకు చాలా సంతోషంగా వుంది. అయితే చిన్న పిల్లలు పాదరక్షలు లేకుండా ఎక్కువ కాలం నిలబడటం, నడవటం చేయలేరని కొంతమంది భావిస్తున్నారు. పాదరక్షల వ్యతిరేకోద్యమం, ప్రాచీనకాలపు స్వచ్ఛత లోనికి వేస్తున్న ఒక అడుగువలె కన్పిస్తున్నది.

''తీద్దును... కాని... కళ్ళు దెబ్బతింటాయి. అసలు గాంధీగారు గావంచి కట్టుకొని పార్లమెంటు మీటింగ్‌కి వెళ్ళారు. ఆయన్ని ఎవరూ తీసిపారేయ లేదు. ఆయన నిరాడంబరతకు గౌరవించారు... అసలు మన దేశం గాంధీగారిలా నిరాడంబరత అవలంబించినప్పుడు...''

''చాల్లెండి... ఇంకేం మాట్లాడకండి, మీరు కూడ రేపటినుంచి గావించి కట్టుకొని ఆఫీసుకి వెళ్ళండి'' కోపంగా అని మొఖం అటు తిప్పుకొని కూర్చుంది.

*　　*　　*

ఆఫీసులో సుబ్రావ్ అంటే మొత్తం ఆఫీసులో అందరికి మంచి అభిమానం ఏర్పడింది. కారణం లేకపోలేదు. ఆఫీసరు అన్న గర్వం వీసమెత్తు లేకుండా అందరితో సరదగా, మంచిగా ఉండడమే. అందులో చిన్నవయసే సుబ్రావ్‌ది కాబట్టి అంతకు ముందు ఏ ఆఫీసర్‌ముందు నిలబడడానికి భయపడే వాళ్ళందరు కాళీ దొరికినప్పుడల్లా హస్కుకొట్టడం మొదలుపెట్టారు.

ఆఫీసు ఫైల్స్ చూస్తున్న సుబ్రావ్ దగ్గరకు ఆఫీసు స్టాఫ్ కొంతమంది చేతో లిస్టు పట్టుకొని రావడం చూసి ''ఏమిటోయ్ విశేషం'' అన్నాడు.

''సార్! ప్రతీ ఏడాది దసరాకి దుర్గాదేవిని పెడతాం. అందరం చందాలు వేసుకొని చాలా బ్రహ్మాండంగా దేవిని పెడతాం సార్. క్రిందటేడాది ఆఫీసరుగారు నూటయాభై ఇచ్చారు సార్'' అన్నారు.

''ఈ ఏడాది మీ పేరున రెండు వందలు వేసాం సార్'' అన్నారు అందరు ఏకకంఠంతో.

మాడిపోయిన పెసరట్టులా సుబ్రావ్ మొఖం మాడిపోవడం చూసి ఆఫీసు స్టాఫ్ అంతా ఒకరి మొఖాలు ఒకరు చూసుకున్నారు.

ఫోను గణగణ మ్రోగుతుండడంతో ''మీరు వెళ్ళండి బయటకు'' అని అధికారంగా అంటున్న సుబ్రావ్ మాటకు బయటకు నడిచారు.

ఆఫీసరుగారికి అంత సడన్‌గా ఎందుకు కోపం వచ్చిందో? ఎప్పుడులేనిది అంత అధికారంగా ఎందుకు మాట్లడారో అర్థంగాక ఆఫీసు స్టాఫ్ ఆశ్చర్యపోయారు.

ఇంటికి వచ్చాడన్నమాటేగాని సుబ్రావ్‌కి భోజనం మీద, నిద్రమీద దృష్టిలేదు.

అన్నం తింటుంటే రెండువందలు ... రెండు వందలు అని ఆఫీసు స్టాఫ్ అంతా ఏక కంఠంతో అంటున్నట్లు అనిపించింది.

మధ్యలోనే కంచంలో చేయికడుక్కొని లేచిన భర్తను చూసి, ''ఏమయిందండి? వంట్లోగాని బాగుండలేదా'' అని కంగారుగా అడుగుతున్న గాయిత్రిని చూసి 'ఏం లేదు, నా మనసేం బాగుండ లేదు. నా గదిలోకి ఏవరు రావద్దు' అని మంచంమీద బోర్లా పడుకున్నాడు.

మంచం మీద పడుకున్నాడే కాని అటు ఇటు దొర్లుతున్న సుబ్రావ్‌ని చూసి అసలు కారణం ఏమిటా అని ఆలోచించసాగింది గాయిత్రి.

కళ్ళు మూసినా, తెరిచినా రెండు వందలు కనబడసాగింది సుబ్రావ్‌కి.

ఉహూ...లాభంలేదు. ఇంకా వారం రోజులుంది దసరావాళ్ళు నా వెంట పడకమానరు. దీనికి ఒక ఉపాయం ఆలోచించాలి అని తీవ్రంగా ఆలోచించసాగాడు.

'హాయే! తట్టింది ఐడియా! వెధవలు ఆఫీసరంటే నా ముందు నిలబడడానికి గజగజ వణికి చావలసింది. రెండు నెలల క్రితం ఆఫీసరుగా ఆఫీసుకి వచ్చినప్పుడు ఒక్కడి నోటి వెంట మాట రాలేదు... ఫ్రీగా... సరదగా వాళ్ళతో ఉండబట్టే వాళ్ళకు భయం లేకుండాపోయి చందా రెండు వందలు ఇవ్వమని దర్జాగా అడిగారు. అమ్మో! రూపాయి కాదు ... అర్ధరూపాయి కాదు... వెధవలు ఒక్కొక్కడిని ట్రాన్స్‌ఫర్ చేయించి పారేస్తాను ... పిచ్చిపిచ్చిగా ఆఫీసులో వాగితే డిస్‌ప్లెయిన్ లేకుండా ప్రవర్తించినా రేపటి రోజు నుంచి లేని కోపం తెచ్చుకుని హడావిడి చేయాలి.

అందరి నోరులు మూత పడడమే కాకుండా చందామాట ఎత్తరు.





సుబ్రావ్‌కి కోపం వచ్చింది

అనుకున్న ప్రకారం ఆఫీసుకి మరునాడు వెళ్ళి అందరి మీద పెద్ద పెద్ద కేకలు వేసి హడావిడిచేసి పారేశాడు సుబ్రావ్.

అందరికి సుబ్రావ్‌కి అంత సడన్‌గా ఎందుకు కోపం వచ్చిందో అర్థంగాక తల గోక్కోసాగారు.

దసరా దగ్గర పడుతోంది. చందా డబ్బులు అడిగితే బాగుండును అని ఎవరికివారే అనుకున్నారు కాని, సుబ్రావ్ దగ్గరకు వెళ్ళే ధైర్యంలేక వెళ్ళలేక పోయారు.

ఆఫీసర్‌గారికి కోపం తగ్గినాక వెళ్ళి చందా డబ్బు అడగవచ్చు అనుకున్నారు.

కాని సుబ్రావ్ మాత్రం ఇంటికి వచ్చి తెగపొంగిపోసాగాడు.

తను వేసిన ప్లాన్ బాగ సక్సస్ అయిందని, లేకపోతే రెండు వందలు ఇవ్వవలసివచ్చేదని. ఒక్కరికి నన్ను అడిగే ధైర్యం లేకపోవడం అటుంచి, ఎవరికి వారె వాళ్ళని ఎక్కడ ట్రాన్స్‌ఫర్ చేసిపారేస్తాను ఏమో అని గాభరపడి చస్తున్నారు. బాగా కుదిరింది రోగం... రేపు చక్కా ప్రొద్దున్న ట్రైన్‌కే అత్తారింటికి వెళ్ళిపోవచ్చు... ఈ రోజు ఎక్కడ చందా అడుగుతారో అని మరీ అందరిమీద ఎగిరి పోయానని ఒక్కడుకూడ నోరెత్తలేకపోయాడని, హ...హ...హ అని పగలబడి నవ్వుకోసాగాడు సుబ్రావ్...

"ఏమండీ ? ఏమయిందండి ? మీలోమీరు ఆ నవ్వేమిటి" అంది గాయిత్రి.

నాలిక చివరిదాక వచ్చింది సుబ్రావ్‌కి... తను వేసిన ప్లేన్... జరిగిన కథ చెప్పాలని... కాని ఇప్పటికీ పిసినారీ అంటున్న గాయిత్రి ఇంకా ఎగతాళి చేస్తుంది అని "ఏంలేదు" అని..."అన్నట్లు మనం రేపు ఊరెళ్ళిపోతున్నాం... రెడీగా ఉండు... నేనలా బజారులోకి వెళ్ళివస్తాను" అన్నాడు.

"ఎంత మంచివారండి మీరు... నా మనసులో కోరిక ఇట్టే గ్రహించారు... తొందరగా వెళ్ళిరండి" అంది.

* * *

కాలింగ్ బెల్ గణగణ మ్రోగుతుండడంతో బట్టలు సర్దుతున్న గాయిత్రి వెళ్ళి తలుపు తీసింది.

పాతికమందిదాక మనుష్యులుండడం చూసి "ఎవరు మీరు ? ఎవరు కావాలి" అంది.

"నమస్కారం అమ్మా ! మేము ఆఫీసరుగారి స్టాఫ్పుం. ఇదిగో కాగితం చూడండి" అని ఒక లిస్టు కాగితం గాయిత్రి చేతికి అందించారు.

"ఆఫీసరుగారు లేరు, ఇప్పుడే బజారులోకి వెళ్ళారు" అంది.

"సార్ ఎందుకమ్మ...ప్రతీఏడాది ఆఫీసరుగారు అంటే అయ్యగారి ముందు ఆఫీసరుగారు నూటయాభై ఇచ్చేవారు. క్రొత్తగా వచ్చిన ఆఫీసరు గారు రెండువందలు ఇస్తారు అనుకొని సార్‌గారి పేరున వ్రాసేసాం కూడ చూడండి. సార్‌గారు ఇచ్చేవారు... ఎంత సహృదయులు... మంచివారు.. ఎందుకోగాని ఈ మధ్యన సడన్‌గా సార్‌గారికి కోపం రావడమే కాకుండా, మాతో చాలా సీరియస్‌గా ఉంటున్నారు. అది మా దురదృష్టం! అసలు మేము ఇంటికి రాకూడదమ్మా! కాని ఆఫీసరుగారు ఆఫీసు నుండి బయలుదేరినాక ఆఫీసు టైమ్ అయినాక తెలిసిందీ రేపటి నుంచి శలవు తీసుకున్నారని. ఒకవేళ ఊరెళ్ళిపోతారు ఏమో అని ఇంటికి వచ్చాం" అన్నారు అందరు ఏక కంఠంతో.

ఒక్క నిముషం గాయిత్రి ఏం మాట్లాడలేదు.

"మీరు ఆలోచించకండమ్మా! సరదగా జరుపుకునే పండగ, అందులోకి దుర్గాదేవిది ..." అన్నారు.

"ఆయన మాత్రం ఏమంటారులే... ఆయనకు చూపెట్టాం అంటున్నారుగా" అని బీరువా తెరిచి రెండువందలు వాళ్ళకిస్తూ 'మేము సరదగా వచ్చి దుర్గదేవిని చూసేవాళ్ళం, కాని ఊరెళ్ళిపోతుండడం వలన రాలేము' అంది.

"మీరు, ఆఫీసరుగారు వస్తే మాకు సంతోషంగా ఉండేదమ్మా" అని వాళ్ళు వెళ్ళిపోయారు.

* * *

బజారు నుంచి సుబ్రావ్ ఈల వేస్తూ వచ్చాడు. మొఖంలో సంతోషం కొట్టవచ్చినట్లు కనబడుతోంది.

గాయిత్రి భర్త మొఖంలోకి చూసి, మీరు ఈ మధ్యన పూర్తిగా మరిపోయారండి. ఎప్పుడు హుషారుగా, సంతోషంగా ఉంటున్నారు. ఏమిటో విశేషం నాకు చెప్పండి సంతోషిస్తాను అని "అన్నట్లు మీ ఆఫీస్ స్టాఫ్ వచ్చారండి" అంది.

"ఆ... వచ్చారా ? తలుపుకాని తీశావేమిటి" అన్నాడు కంగారుగా.

"అదేంటండి...తలుపు కొడితే తియ్యకుండా ఎట్లా అవుతుంది" అంది.

"చంపేసావే! తీస్తేతీశావు ... ఎవరు లేరని చెప్పలేక పోయవా" అన్నాడు కంగారుగా.

"ఎదురుగుండా నేను వాళ్ళకు కనబడుతుంటే మనుష్యులు లేరని ఎలా చెప్పడం అండి" అంది నవ్వుతూ గాయిత్రి.

"నవ్వకే... నా గుండె భగ్గున మండిపోతుంటే వెధవనవ్వు. ఆ వెధవలు ఏమైన అడిగారా" అన్నాడు.

"అదేం మాటలండి... వాళ్ళు మాత్రం

మదరాసులోని ప్రముఖ తెలుగు సాంస్కృతిక సంస్థ 'కళాసాగర్'వారు నూతన సంవత్సర కానుకగా ఏర్పాటు చేసిన నృత్య కార్యక్రమాలలో పాల్గొన్న ప్రముఖ నర్తకి కుమారి యామినీ కృష్ణమూర్తి.

కొత్త గొంతులు

టి.యల్. కాంతారావు

''రగులుతున్న ప్లవంలో
మనిషి తీరని దాహమై
సజీవమైన అసంఖ్యాక ఆత్మల బలంతో
ఈ మట్టిలోంచి
నీటిలో గాలిలో తిరిగే
నీవు—నేను ముందుకు నడవాలి''—నిఖిలేశ్వర్.

కవిత్వం ప్రజల దగ్గరకు వెళ్లాలని కుందుర్తి ఎప్పుడూ చెప్తూ ఉండేవాడు. కవిత్వంలో భావ శిల్పాలు సమ పాళ్లతో కలియాలని ప్రతివాడి నిర్ణయం. శిల్పం భావాన్ని మింగేసినా, భావం శిల్పాన్ని మింగినా మిగిలేది అకవిత్వమే. ఏ ఆశయంతో దిగంబర కవులు కవితా ఉద్యమాన్ని ప్రారంభించారో ఆ ఆశయ సాధనకై పోరాటానికి నిఖిలేశ్వర్ కవిత్వం కొంత బలాన్నిచ్చింది. దిగంబర కవులుగా మూడు సంకలనాలను ప్రచురించినపుడు ఆత్మీయతా ముద్రలో కొంత భేదం సూక్ష్మ దృష్టికి గోచరమవుతుంది. స్థూలంగా దిగంబర కవులను వేరుచేసి ఆ సంకలనాల మేరకు విలువలు నిర్ణయించటం కష్టం. పారే సెలయేరు జ్వాలాముఖి కాగా సముద్ర మధ్యంలోని ప్రశాంతి వంటివాడు నిఖిలేశ్వర్. తిరుగుబాటుతత్వం దిగంబర కవులందరిదీ ఒకటే. ప్రదర్శనలోనే కించిద్భేధం.

నిఖిలేశ్వర్ కవిత్వంలో సెక్సు సింబల్స్ బాగా కనబడతాయి. అవి సెక్సు సాహిత్యానికి చెందినవి కావు. తను వెక్కిరిస్తున్న వ్యవస్థకు హేళనాత్మక ప్రతీకలుగా కొన్ని చోట్ల దిక్కులేని దీనుల వేదనగా మరికొన్ని చోట్ల అగుపిస్తాయి.

పంథొమ్మిది వందల అరవై అయిదు నాటికి— దేశంలో పాతుకున్న జడత్వం, వెన్నెముక విరిగిన యువతరం, సెక్సు సాహిత్యం, జనంలో పిరికితనం, కుక్క కాపలా మనస్తత్వం, వేయి పడగలుగా విస్తరించిన దోపిడి, మరో రూపంగా మారిన వెట్టిచాకిరి, హీనంగా, హేయంగా, ఛండాలంగా, దిక్కులేక, దారితోచక, నిస్సహాయంగా అమ్ముడు పోతున్న మానం, కుళ్ళిపోయిన సాహిత్యం, అవ్యవస్థితమైన మేధస్సు ఇవన్నీ నిఖిలేశ్వర్ కవిత్వానికి భావవాహికలుగా రూపాన్ని పొందాయి. ఆరంభంలో నిర్వేదాన్ని, నిరాశని కవి వివరించినా దిగంబర కవుల సామూహిక పరిణామంలో అతనూ భాగస్వామి అయ్యాడు. చీకటిని పదేపదేదూషించినందువల్ల అదిపోదు. నిద్రిస్తున్న జనచైతన్య వ్యాఘ్రగర్జగా సార్థకతనిపొందితేనే కాని ఈ వ్యవస్థ అంతం కాదు. చైతన్యం క్రమబద్ధం కావటానికి సిద్ధాంత భావం ఆలంబనం కావాలి. మార్క్సియ సిద్ధాంతం దీనికి ఏకైక మార్గంగా ఆనాటికీ, ఈనాటికీకూడా ఈకవులకు కనబడింది. అందుకే నిఖిలేశ్వర్ దిగంబర కవిగా మూడవ సంపుటిలో—

''కూలుతున్న విలువల్ని ధ్వంసంచేసి
తొక్కుతున్న సుఖాల పెరుపులపై
శూన్యంలాంటి శవాన్ని కాల్చి
ప్రాణం కోసం
మళ్ళీ పంచిపెట్టు హింసను
హింస లోంచిపుట్టే స్వచ్ఛమైన ప్రేమను''

అంటాడు.

ఒక మార్పుని ఆశించేటప్పుడు ఆ మార్పు మునపటి సంప్రదాయంతో పూర్తిగా ఛేదించేదయినప్పుడు దానిని కోరే వ్యక్తి పురాసంప్రదాయాన్ని

టోటల్‌గా తిరస్కరిస్తాడు, ద్వేషిస్తాడు. కనుకనే నన్నయ నుండి, అభ్యుదయ కవిత్వం వరకూ నిఖిలేశ్వర్ 'ఆత్మయోని'లో తిరస్కరించింది. ధ్వంసం లక్ష్యంగా ఉన్నప్పుడు ఆలోచన స్థానాన్ని ఆవేశం ఆక్రమిస్తుంది. నిర్మాణాన్ని గురించి యోచన చేసేటప్పుడు ఆవేశంపాలు తగ్గి ఆలోచన పెరుగుతుంది.

''ఎవరికివారు పూర్తిగా డబ్బుకి దాస్యం
చేస్తున్నప్పుడు
బిచ్చగాళ్ళు—బీదవాళ్ళు— చిక్కిచచ్చినవాళ్ళు
ఈ అడివి తోడేళ్ళకు మిగిలిపోయినపుడు
చెప్పు సత్యం మరోసారి చెప్పు
దేవుళ్ళ కోసం — రాజుల సమాధుల కోసం
బంగారు ఇటుకలతో గోడలు లేపే ఈ
దేశంలో
మట్టిగోడల గోడు వినేవాడెవ్వడు ?''

ఈ పాదాల్లో కనబడే వేదనను ప్రతి పాఠకుడూ అర్థం చేసుకుంటాడు. ఇది పూర్తిగా మార్గం కనబడని నిర్వేద ప్రవృత్తి. ఈ ప్రవృత్తిలోంచి విధ్వంస వాదం ఆరంభమవుతుంది. నిలకడలేని స్థితి ఏర్పడుతుంది. అట్లాంటి స్థితిలోంచి ఒక దృక్పథంతో నిర్మాణాత్మకమైన, మహత్తరమైన మానవీయ వ్యవస్థ కోసం కవిత్వాన్ని మరో దిశగా పయనింప చేశారు దిగంబర కవులు. నిఖిలేశ్వర్ 'భయం' అనే ఖండికలో ఈ కుష్టు వ్యవస్థను విచ్ఛేదం చెయ్యటంలో స్థైర్యాన్ని ఆవాహనజేశాడు. జనం సాయుధమైతేనే స్వచ్ఛమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కల వ్యవస్థ పుడుతుందని నమ్మాడు. యాభైలక్షల కట్టు బానిసలున్న దేశాన్ని గురించి చెబుతూ —

''మట్టి బొమ్మలుగా
మన్నులో దుమ్ముగా మారుతున్న
యాభైలక్షల కట్టు బానిసలున్న దేశంలో
వెట్టిచాకిరీ రూపం మారినా
పాలకుల స్వభావం మారని ఈ పవిత్ర
భూమిలో
ఏ మూలనైనా మనలో మనిషి బతికి ఉంటే
విముక్తికోసం కసిగా బిగిస్తాడు పిడికిలి''

అని సాయుధ పోరాటాన్ని సమర్థించిన కవి నిఖిలేశ్వర్. ★

ఉద్యోగస్తులు కాదు. చందాలడిగారని అంతలేసి మాట్లంటున్నారు'' అంది.

''చాల్లే వెధవ కబుర్లు, ఇంతకీ వాళ్ళు ఏమైన అడిగారా కొంపదీసి'' అన్నాడు.

''అడగడమేమిటండి ? మీకు చూపెట్టారట కదా ? రేపు రమ్మందాం అంటే ఎలాగు ఊరికి వెళ్ళిపోతున్నాం అని ఇచ్చేసాను.''

''ఆ... ఇచ్చేసావా ? చంపేసావ్ ! అసలు నిన్ను ఎవరు ఇమ్మన్నారు, నీకా అధికారం ఎక్కడిది ? నేను చచ్చాననుకున్నావా ?'' కోపంతో సుబ్బాబ్ ఊగిపోయాడు.

''రామ ! రామా ! శుక్రవారంపూట ఇవేం మాటలండి ! మిమ్మలను పదికాలాలు చల్లగా చూడమనే దుర్గాదేవి పూజ కదా అని... మీరు మాత్రం ఇవ్వరా అని ఇచ్చానండి'' అంది. అప్పటికే గాయిత్రి కళ్ళు నీళ్ళతో నిండుకున్నాయి.

''నోరుముయ్ ! అసలు నిన్ను ...ఆ వెధవలకి బుద్ధిఉండాలి! ఇంటికి వచ్చి అడుగుతారా? అడిగితే అడిగారు తగదునమ్మా అని ఇస్తావా ? అసలు ఎంతిచ్చావో తొందరగా చెప్పి ఏడవ్వే'' అని పిచ్చివాడిలా అరవసాగాడు.

''రెం...రెం...రెం...డు వం...దలండి''అంది.

''అమ్మో ! అమ్మో ! రెండు వందలే... నీకు చేతులు అంత డబ్బు ఇవ్వడానికి ఎలాగొచ్చాయే ! నేను వారం రోజులబట్టి కష్టపడి నటించినదంతా గంగలో కలిపేసావ్. రూపాయి కాదు రెండు రూపాయలు కాదు, రెండు వందలు...నా ఎదురుగుండా లే...'' అని పిచ్చివాడిలా పెద్ద పెద్ద అరుపులు అరవసాగాడు.

''ఎదురుగుండా కనబడనులెండి రేపటినుంచి. ఎలాగు వెళుతున్నాం కదా, నేను అక్కడే పుట్టింటిలో ఉండిపోతానులెండి. సంవత్సరానికి ఒకసారి వచ్చే దసరా పండుగకి మామూళ్ళు ఇవ్వడానికి, చందా ఇవ్వడానికి ఇంత ఏడుస్తారు అనుకోలేదు'' అంది వెక్కిళ్లమధ్య గాయిత్రి.

''నోరుముయ్ ! చేసిన వెధవపని చాలక, ఇంకా ఊరెళ్ళుతుందట... మళ్ళీ రైలు చార్జీలు దండగకి. అసలు నువ్వు నా ముందునుంచి లే ! నిన్ను చూస్తుంటే నాకు రెండు వందలు గుర్తు వస్తున్నాయ్'' అని గట్టిగా అరవసాగాడు.

పాపం నిజంగా సుబ్బాబ్‌కి కోపం వచ్చింది. ★